క్లుప్తంగా

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

అర్వపల్లి : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని డీసీసీబీ మాజీ చైర్మన్ బీరవోలు సోమిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని అడివెంలలో హనుమాన్ మాలధారులు సోమవారం ఇరుముడి మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపారు. రేఖ చారిటబుల్ ఫౌండేషన్ చైర్ పర్సన్ రేఖ ఆధ్వర్యంలో మాలధారులకు, భక్తులకు అన్నదానం చేశారు. గత వారం రోజులుగా మాలధారులకు భిక్ష ఏర్పాటు చేయడంతో పాటు అన్ని వసతులు కల్పిస్తున్న రేఖ ఫౌండేషన్ వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో బీరవోలు విక్రంరెడ్డి, రేఖ చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్, మాజీ సర్పంచ్ మద్ది పద్మ, మాలధారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన సుధీర్‌రెడ్డి



హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సుధీర్‌రెడ్డి

తిరుమలగిరి : సీఎం రేవంత్‌రెడ్డిని తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ అధికార ప్రతినిధి సంకెపల్లి సుధీర్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.

3న వాహనాలకు వేలం

తుంగతుర్తి : ఈ నెల 3న తుంగతుర్తి ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు తుంగతుర్తి ఎక్సైజ్ సీఐ బాలాజీనాయక్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో ఎక్సైజ్‌శాఖ దాడుల్లో పట్టుబడిన వాహనాలకు వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల ఆధారంగా బహిరంగ వేలం నిర్వహించబడుతుందని, అధిక వేలం పాడిన వారికి వాహనం ఇవ్వనున్నట్లు తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు ఈఎండీ 50శాతం చెల్లించి పాల్గొనాలని సూచించారు.

బస్సు సర్వీసు ప్రారంభం



బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న గ్రామస్తులు

తుంగతుర్తి : గొట్టిపర్తి గ్రామంలో సోమవారం నూతన బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర కన్వీనర్ కోతి రాములు మాట్లాడా రు. నూతన సంవత్సరం సందర్భంగా సూర్యాపేట డిపో నుంచి గొట్టిపర్తి గ్రామానికి నూతనంగా బస్సు సౌకర్యం కల్పించడం హర్షణీయమన్నారు. ఈ బస్సు సౌకర్యాన్ని ఎల్లప్పుడూ కొనసాగించాలని కోరారు. ఈ బస్సు సూర్యాపేట నుంచి ఉదయం 9:30గంటలకు ఒకసారి, మధ్యాహ్నం 1:30గంటలకు రెండోసారి బయలుదేరి అర్వపల్లి, తుంగతుర్తి, వెంపటి మీదుగా గొట్టిపర్తికి ఉదయం 11:00గంటలకు, సాయంత్రం 4:00గంటలకు చేరుకుంటుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు గ్రీన్ బోర్డు బహూకరణ

సూర్యాపేట రూరల్ : బాలెంలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని చిలుక వివేక పుట్టిన రోజు సందర్భంగా పాఠశాలకు గ్రీన్ బోర్డు బహూకరించారు. అలాగే విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థుల అందరి సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శామంతకమణి, నాగమణి, రషీద, వసంత, లావణ్య, రమాదేవి, సుకన్య, బాలుస్వామి, జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

ధనుర్మాస పూజలు



వేడుకల్లో పాల్గొన్న భక్తులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా సోమవారం నాయకి నాయక సేవను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాదేవి అమ్మవారికి మంగళ హారతులతో విశేష పూజలు జరిపారు. తిరుప్పావై పారాయణం, నర్సింహ సహస్రనామ పారాయణం, గోదాదేవి అమ్మవారి పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు





సూర్యాపేటలో కలెక్టర్ వెంకట్రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అదనపు కలెక్టర్లు



ఎమ్మెల్యే జగదీష్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

సూర్యాపేట క్రైం : పోలీసు సిబ్బంది అందరూ టీమ్‌గా పనిచేసి ఉత్తమ సేవలు అందించాలని ఏఎస్పీ నాగేశ్వరరావు అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. గత సంవత్సరం పోలీసు సిబ్బంది బాగా పనిచేశారన్నారు. ఈ సంవత్సరం కూడా ఎస్పీ రాహుల్‌హెగ్డే పర్యవేక్షణలో జిల్లాలో ప్రజలకు ఉత్తమైన సేవలు అందిస్తామన్నారు. నిర్దేశిత లక్ష్యాల కోసం ప్రణాళిక ప్రకారం అందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నాగభూషణం, ప్రకాష్, సీఐలు మహేష్, నాగార్జున, రాజశేఖర్, అశోక్, శివశంకర్, మురారి, రాము, రామలింగారెడ్డి, రాఘవులు, రామకృష్ణారెడ్డి, ఆర్ఐ నారాయణరాజు, ఎస్ఐలు పాల్గొన్నారు.

తిరుమలగిరి : నూతన సంవత్సర వేడుకలను తిరుమలగిరి మండలంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. తిరుమలగిరిలో జిల్లా వైద్యాధికారి కోటాచలం కేక్ కట్ చేశారు.

చివ్వెంల మండల పరిధిలో..

చివ్వెంల : మండల పరిధిలోని గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖాసీంపేటలోని బెతెస్థ మినిస్ట్రిస్ ప్రార్థన మందిరంలో జిల్లా క్రైస్తవ ఫోరం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో



సూర్యాపేటలోని జనగామ క్రాస్ రోడ్డులో కేక్ కట్ చేస్తున్న ఏఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీ

పాస్టర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు దుర్గం ప్రభాకర్, మోజెస్, సైమన్, రాజు, వాసు, యేసుపాదం, మీసాల తీతు, బాబు, ఉపేందర్, కళింగ, వెంకట్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు (ఎస్) : మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయానికి భక్తులు బారులుదీరారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఆశ్రమంలో వృద్ధులకు సన్మానం..

మద్దిరాల : రెడ్డిగూడేనికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు నాగెల్లి అరుణ్‌కుమార్ సోమవారం దంతాలపల్లి మండలం పెద్దముప్పారంలోని అమ్మఒడి ఆశ్రమంలో వృద్ధులతో కలిసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేశారు. అనంతరం వారిని సన్మానించి, అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాస్టర్ చార్లెస్, రెడ్డిగూడెం సర్పంచ్



తిరుమలగిరిలో కేక్ కట్ చేస్తున్న జిల్లా వైద్యాధికారి కోటాచలం

బర్పటి ఉపేందర్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు దగ్గుల మల్లయ్య, నాయకులు సందీప్‌రావు, మల్లిక్, నాగెల్లి శ్రీనివాస్, యాకయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

అర్వపల్లి : నూతన సంవత్సర వేడుకలను మండలంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అర్వపల్లి, జాజిరెడ్డిగూడెంలలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయాలు, తిమ్మాపురంలోని సూర్యక్షేత్రంలో తెల్లవారుజాము నుంచే పూజలు నిర్వహించారు. జాజిరెడ్డిగూడెం మండలవ్యాప్తంగా చర్చిలలో ప్రార్థనలు నిర్వహించి, కేక్‌లు కట్ చేశారు. మహిళలు ఇళ్ల ఎదుట రంగులతో ముగ్గులు వేశారు.

జగదీష్‌రెడ్డి, కిషోర్‌లకు శుభాకాంక్షలు

జెడ్పీటీసీ వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల నాయకుడు రామలింగయ్యలు సోమవారం సూర్యాపేటలో ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి, నల్లగొండలో మాజీ ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



నాగారంలో ముగ్గులు వేస్తున్న చిన్నారులు



తుంగతుర్తి : కొత్తగూడెంలో..



అర్వపల్లి : తిమ్మాపురం సూర్యక్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు



చివ్వెంల : ఖాసీంపేటలోని బెతెస్థ మినిస్ట్రిస్ ప్రార్థన మందిరంలో కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు



అర్వపల్లి : తిమ్మాపురంలోని చర్చిలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్



మద్దిరాల : పెద్దముప్పారంలోని ఆశ్రమంలో వృద్ధులను సన్మానిస్తున్న నాగెల్లి అరుణ్‌కుమార్

కనులపండువగా లక్ష పుష్పార్చన

భానుపురి : జిల్లా కేంద్రంలోని శబరినగర్ శ్రీధర్మశాస్త్ర అన్నదాన సేవాసమితి ప్రాంగణంలో సోమవారం అయ్యప్పస్వామికి లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడకల్లో సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, శ్రీధర్మశాస్త్ర సేవా సమితి అధ్యక్షుడు ఎర్రంశెట్టి ఉపేందర్, అంతటి విజయ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి రాచకొండ దేవయ్య, శ్రీధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి నిర్వాహకులు వెంపటి పురుషోత్తం, రాచకొండ కృష్ణ, చీకూరి కృష్ణ, పిట్టల ఉపేందర్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



లక్ష పుష్పార్చన చేస్తున్న భక్తులు

కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్

నాగారం : నాగారం మండల కేంద్రానికి చెందిన కొమ్ము యాకస్వామిని కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేస్తున్న ట్లు నాగారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మంగదుడ్ల దశరథ తెలిపారు. సోమవారం విలేకరులతో మా ట్లాడారు. కొమ్ము యాకస్వామి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడడంతో అతడిని పార్టీ నుంచి తొలగిస్తున్నట్లు తెలిపారు.

ఇంటింటికీ అయోధ్య రాముడి అక్షింతలు



భానుపురి : 42వ వార్డులో అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు



తుంగతుర్తిలోని రామాలయం నుంచి అయోధ్య రాముడి తలంబ్రాలను తీసుకెళ్తున్న భక్తులు

భానుపురి : ఈ నెల 22న అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా అయోధ్యలో పూజలు నిర్వహించిన అక్షింతలను సోమవారం సూర్యాపేట పట్టణంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 42వ వార్డు బాధ్యుడు చలమల్ల నరసింహ మాట్లాడారు. అక్షింతలను ఇళ్లలోని పూజా మందిరంలో ఉంచి 22వ తేదీన శ్రీరామ తారకమంత్రాన్ని 108 సార్లు జపించి శిరస్సుపై వేసుకోవాలన్నారు. సాయంత్రం సింహద్వారాల ముందు ఐదు దీపాలను వెలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అప్పం శ్రీనివాసరావు, బొట్టు వీరయ్య, అనంతుల రవీందర్, కందగట్ల అనిల్, మురిసెట్టి రామ్మూర్తి, సుజాత, కృష్ణవేణి, ధనలక్ష్మి, రమ, ప్రేమలత, లలిత, హేమామాలిని, విజయలక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రాముడి తలంబ్రాల పంపిణీ

తుంగతుర్తి : అయోధ్యలో జనవరి 22న జరిగే రామమందిర ప్రారంభోత్సవం, శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపనను పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా పంపిణీ చేస్తున్న అయోధ్య రాముడి తలంబ్రాలు ఇటీవల మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయానికి చేరారు. ఈ సందర్భంగా ఆలయంలో తలంబ్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి సోమవారం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం అర్చకుడు కాటూరు రామాచార్యులు మాట్లాడారు. తలంబ్రాలను ఈ నెల 15 వరకు మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో ప్రతి ఇంటికీ వితరణ చేయనున్నట్లు తెలిపారు. అలాగే మండల కేంద్రానికి చెందిన జ్యూయలరీ వ్యాపారి ఆనంద్ రామాలయానికి రూ.40వేల విలువ గల మైక్‌సెట్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాల వెంకన్న, ఓరుగంటి సత్యనారాయణ, గోపాల్‌రావు, సోమన్న, దయాకర్, వినయ్, నాగన్న, సంజీవ, మల్లయ్య, సైదులు, కేదారి, గిరి, ఆనంద్, సత్యనారాయణ, రమేష్, అజయ్, భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ దరఖాస్తు పత్రాలు అందించాలి

మోతె : అర్హులందరికీ ప్రజాపాలన దరఖాస్తు పత్రాలు అందజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మోతె మండల కేంద్రంలో జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో దరఖాస్తు పత్రాలు అందక అర్హులైన అనేకమంది ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోలేక పోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ములుగూరు గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు గుంటగాని ఏసు, కొక్కిరేణి సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, చర్లపల్లి మల్లయ్య, సోమగాని మల్లయ్య, బానోతు లచ్చిరాం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మట్టిపెల్లి సైదులు

ఘనంగా మారోజు వీరన్న జయంతి

తుంగతుర్తి : తుంగతుర్తి మండల పరిధిలోని కొత్తగూడెం గ్రా మంలో మారోజు వీరన్న జయంతి వేడుకలను సోమవారం సీపీయూఎస్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మారోజు వీరన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీయూఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న మాట్లాడారు. దళిత, బహుజన ఆశాజ్యోతి మారోజు వీరన్న అని కొనియాడారు. మారోజు వీరన్న పేరును సూర్యాపేట జిల్లాకు పెట్టాలని, వీరన్న జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని కోరారు. ట్యాంక్‌బండ్‌పై వీరన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయుఎస్ఐ నాయకులు మట్టపల్లి లింగయ్య, కొండ శీను, ఎర్ర సత్యం, రాజబోయిన రాజేష్, పూసపల్లి భిక్షం పాల్గొన్నారు.

అర్వపల్లి : మలిదశ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన పోరాటంలో మారోజు వీరన్న పాత్ర మరువలేనిదని సామాజిక తెలంగాణ మహాసభ జిల్లా నాయకుడు దడిపల్లి వెంకట్ అన్నారు. అర్వపల్లిలో సోమవారం ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ (సీపీయూఎస్ఐ) వ్యవస్థాపక అధ్యక్షుడు, కుల, వర్గ జమిలీ పోరాట సిద్ధాంతకర్త మారోజు వీరన్న జయంతిని వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ తుంగతుర్తి డివిజన్ ఇన్‌చార్జ్ ఈదురు వీరపాపయ్య, తెలంగాణ ఉద్యమ కారుడు దిర్శనపు కృష్ణమూర్తి, గుండెబోయిన అంజనేయులు, మేడిపల్లి వేణు, రమావత్ పూల్‌సింగ్, అమృనాయక్, సతీష్, సురేష్, నర్సయ్య, సంతోష్, రామసాని రవి, నర్సింహ, ఉమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి : కొత్తగూడెంలో వీరన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీపీయూఎస్ఐ నాయకులు



అర్వపల్లిలో వీరన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ఉండ్రుగొండలో ముగిసిన అధ్యయనోత్సవాలు



ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

చివ్వెంల : మండల పరిధిలోని ఉండ్రుగొండ శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న అధ్యయనోత్సవాలు సోమవారం ముగిశాయి. శ్రీనమ్మాళ్వార్ల పరమపదోత్సవంతో ఉత్సవాలు ముగిసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. వేదపండితులు శ్రీమాన్ రవికుమారాచార్యులు, అరవిందచార్యులు, ద్రోణాచార్యులు, అనంతాచార్యులు, శ్రీమాన్ క్రిష్ణమాచార్యులు స్వామివారికి పూజలు నిర్వహించారు. వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చకిలం క్రిష్ణకుమార్, బందకవి క్రిష్ణమోహన్, మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలతో సమస్యలు పరిష్కారం

కోదాడఅర్బన్ : ఐక్య ఉద్యమాలతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 7న సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో నిర్వహించనున్న జిల్లా స్థాయి విస్తృత సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు ధనమూర్తి, రాష్ట్ర నాయకులు కేపీ.మంగ, ఆడిట్ కమిటీ సభ్యులు టీఏ.జనార్దన్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు చందా శ్రీనివాసరావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

సూర్యాపేటటౌన్ : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సూర్యాపేట జిల్లా 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు పర్వతం సంధ్యారాణి, ప్రధాన కార్యదర్శి యామా రమేష్, లింగంపల్లి హరిప్రసాద్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, పుట్ట కిషోర్, బ్రహ్మచారి, శ్రీనివాస్, తిరుమలేష్, దేవరాజ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనంతారంలోని చర్చిలో..

పెన్‌పహాడ్ : నూతన సంవత్సరం సందర్భంగా అనంతారంలోని దేవుని ప్రేమ మందిరంలో సోమవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య పాల్గొని మాట్లాడారు. పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ రాజారత్నం, ప్రభాకర్, వుగ్గె కోటయ్య, కొన్నె జానయ్య, జానిమియా, పేరాల మంగ, చింతల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట టౌన్ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి



పెన్‌పహాడ్ : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ మామిడి అనిత, పాస్టర్ రాజారత్నం

అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి



కొండల్‌రెడ్డి స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

నూతనకల్ : పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ అమరులైన వీరుల త్యాగాలు మరువలేనివని సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పులుసు సత్యం అన్నారు. సోమవారం చిల్పకుంట్ల గ్రామంలో పెద్దింటి కొండల్‌రెడ్డి, తొట్ల ఉప్పలయ్య, పెద్దింటి వెంకట్‌రెడ్డిల స్మారక స్థూపాల వద్ద జెండాలను ఆవిష్కరించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కట్టా సత్యనారాయణరెడ్డి, తొట్ల లింగయ్య, గజ్జెల కృష్ణారెడ్డి, కూసు బాలకృష్ణ, ఉప్పుల రమేష్, సామ వెంకట్‌రెడ్డి, కూసు సైదులు, బాలగాని సోమయ్య, బాణాల నర్సిరెడ్డి, బత్తుల సోమయ్య, తొట్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

కుల, ఆదాయ పత్రాల కోసం పాట్లు

- పథకాల దరఖాస్తుకు అవసరమని కార్యాలయాలు, మీసేవా కేంద్రాల చుట్టూ తిరుగుతున్న లబ్ధిదారులు
- గ్రామసభల్లో ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్‌లు అందజేస్తే సరిపోతుందని రెవెన్యూ అధికారుల సూచన

అర్వపల్లి : కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తుండటంతో మీ సేవా కేంద్రాలు కిటకిటలాడుతున్నాయి. ప్రభుత్వం పథకాల అమలుకోసం ఈనెల 28 నుంచి గ్రామగ్రామాన ప్రజాపాలన గ్రామ సభలను నిర్వహిస్తోంది. ఆయా పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రజలు గ్రామసభలకు పెద్ద ఎత్తున వస్తున్నారు. అయితే దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు జిరాక్స్ ప్రతులు జతచేసి ఇవ్వాల్సి ఉండగా.. ప్రజలు మాత్రం ఈ దరఖాస్తు ఫారంతో పాటు ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు జతచేసి ఇవ్వాలని భావిస్తూ మీ సేవా కేంద్రాలకు ఆ సర్టిఫికెట్ల కోసం బారులుదీరుతున్నారు. అయితే ఈ సర్టిఫికెట్లు అవసరం లేదని అధికారులు చెబుతున్నా దరఖాస్తుదారులు వినని పరిస్థితి నెలకొంది. అయితే మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకొని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి ఆర్ఐ, నాయబ్ తహసీల్దార్ సంతకాల కోసం వేచి ఉంటున్నారు. వీరు సర్టిఫై చేశాక సర్టిఫికెట్ పొందడానికి మీసేవా, తహసీల్దార్ కార్యాలయాలకు తిరుగుతున్నారు. ఒకేసారి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తుండటంతో సర్టిఫికెట్ల జారి ప్రక్రియ రెవెన్యూ సిబ్బందికి ఇబ్బందిగా మారింది. దీనికి తోడు ఒకేసారి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేస్తుండటంతో ఆన్‌లైన్‌లో సర్వర్ సమస్య ఏర్పడుతోంది.



అర్వపల్లిలోని మీసేవా కేంద్రంలో దరఖాస్తుదారులు

కుల, ఆదాయ పత్రాలు ప్రస్తుతం అవసరం లేదు



ప్రజాపాలన సందర్భంగా జరిగే గ్రామసభల్లో దరఖాస్తుతో పాటు ఆధార్, రేషన్‌కార్డు జిరాక్స్ ప్రతులను జతచేసి ఇస్తే సరిపోతుంది. ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు ప్రస్తుతం అవసరం లేదు. అవసరం లేని ఈ సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టు తిరుగుతూ ఇబ్బంది పడవద్దు.

– జక్కర్తి శ్రీనివాసులు, తహసీల్దార్

ఆర్థికసాయం అందజేత

నూతనకల్ : తమ తోటి ఆటో డ్రైవర్ అనారోగ్యంతో బాధపడుతుండగా చలించిన ఆటో యూనియన్ సభ్యులు సోమవారం అతడికి ఆర్థికసాయం అందజేశారు. నూతనకల్ మండలపరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బత్తుల పరమేష్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో అదే గ్రామానికి చెందిన ఆటో యూనియన్ సభ్యులు రూ. 12500 నగదును ఆర్థికసాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు పులుసు సైదులు, బత్తుల గాంధీ, పులుసు అశోక్, రవి, పంతం వెంకన్న, కూసు నాగరాజు, ఏర్పుగొండ సురేష్, గునగంటి లింగన్న, తొట్ల రమేష్, పులుసు మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

అర్వపల్లి : ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని పాస్టర్స్ అసోసియేషన్ తుంగతుర్తి నియోజకవర్గ చైర్మన్ కేలోతు చంద్రశేఖర్ కోరారు. సోమవారం జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామంలోని కల్వరి ప్రేమ ప్రార్థన మందిరంలో 30 మంది పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అలాగే కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు చెడిపల్లి వీరయ్య, సంసోన్, శ్రీకాంత్, సోమన్న, ఊషయ్య తదితరులు పాల్గొన్నారు.